
వెల్దుర్తిలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న సునీతారెడ్డి కోడలు కీర్తిశ్రీనివాస్‌రెడ్డి


శివ్వంపేట: చెన్నాపూర్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న సునీతారెడ్డి కోడలు రిత్వికరెడ్డి

# ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే..

● కొల్చారం మండల బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి అనిల్ కుమార్ ధీమా ● సునీతమ్మను గెలిపించండి: ఎన్నికల ప్రచారంలో కోడళ్లు కీర్తిరెడ్డి, రిత్వికరెడ్డి

నర్సాపూర్/చిలిపిచెడ్/కొల్చారం/వెల్దుర్తి/కౌడిపల్లి/శివ్వంపేట, నవంబర్ 28: నర్సాపూర్ ఎమ్మెల్యేగా సునీతారెడ్డి గెలుపు పక్కా అని, ప్రజలంతా బీఆర్‌ఎస్ పార్టీ వైపే ఉన్నారని కొల్చారం మండల బీఆర్‌ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. కొల్చారం మండలంలోని సంగాయిపేటలో మంగళవారం సర్పంచ్ మానస, వైస్ ఎంపీపీ అల్లు మల్లారెడ్డితో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ ఎన్నికల ప్రచారంలో మాజీ జడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, పుర్ర ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

☛ సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని నర్సాపూర్ ఎమ్మెల్యే చిలుముల మదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం కౌడిపల్లి మండలంలో ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ పద్మనర్సింహారెడ్డి, మాజీ సీడీసీ చైర్మన్ దుర్గారెడ్డి తదితరులు ఉన్నారు.

☛ నర్సాపూర్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కోడలు కీర్తిశ్రీనివాస్‌రెడ్డి మంగళవారం వెల్దుర్తి మండల కేంద్రంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ భాగ్యమ్మఆంజనేయులు, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, పలువురు నాయకులతో కలిసి కీర్తిశ్రీనివాస్‌రెడ్డి గడపగడపకూ తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి సునీతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

☛ శివ్వంపేట మండలంలోని శివ్వంపేట, గోమారం, గూడూ రు, ఏదుల్లాపూర్, దొంతి, చండి, చెన్నాపూర్ తదితర గ్రామాల్లో నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతుగా కార్తు గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. చెన్నాపూర్‌లో సునీతాలక్ష్మారెడ్డి చిన్నకోడలు రిత్వికరెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ బోళ్ల భారతిభిక్షపతి, ఉపసర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

☛ నర్సాపూర్ నియోజకవర్గం అభివృద్ధి కేవలం బీఆర్‌ఎస్ పార్టీతోనే సాధ్యమని సోమవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి కోడలు రుత్వికారెడ్డి పేర్కొన్నారు. నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో ఆమె ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నయీమొద్దీన్, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.


కొల్చారం: సంగాయిపేటలో ఎన్నికల ప్రచారం చేస్తున్న మండల బీఆర్‌ఎస్ ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్


చిలిపిచెడ్: జగ్గంపేటలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్

☛ చిలిపిచెడ్ మండలంలోని సోమక్కపేట, చిట్కుల్, గౌతాపూర్, శీలాంపల్లి గ్రామాల్లో మంగళవారం వైస్ ఎంపీపీ విశ్వంభరస్వామి ఇంటింటికీ తిరిగి ప్రచారం నిర్వహించారు.

☛ 30 తేదీన (గురువారం) జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీకి ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలని చిలిపిచెడ్ మండల ఇన్‌చార్జీ జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మన్సూర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల కేంద్రమైన చిలిపిచెడ్, చండూర్, జగ్గంపేట, గౌతాపూర్ గ్రామాల్లో ఇంటింటికీ ప్రచారంలో మన్సూర్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అశోక్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


నర్సాపూర్‌లో ఇంటింటీ ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డి కోడలు రుత్వికారెడ్డి

☛ కొల్చారం మండలంలో నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతారెడ్డికి మద్దతుగా ఆయా గ్రామాల సర్పంచులు, బీఆర్‌ఎస్ శ్రేణులు మంగళవారం ఇంటింటికీ ప్రచారాన్ని నిర్వహించారు. కారు గుర్తుకే ఎలా ఓటు వేయాలని అభ్యర్థించారు. ఎనగండ్లలో సర్పంచ్ వీరారెడ్డి, ఎంపీపీ మంజుల, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గౌరీశంకర్ గుప్తా, మండల రైతు బంధు సమితి కోఆర్డినేటర్ భూపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. ఏటిగడ్డమాందాపూర్‌లో మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు విష్ణువర్ధన్‌రెడ్డి, గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు రాజాగౌడ్ ఆధ్వర్యంలో కారు గుర్తుకే ఓటు వేయాలని కోరారు. కొల్చారంలో సర్పంచ్ ఉమ రాజాగౌడ్, ఎంపీటీసీ అరుణ కృష్ణాగౌడ్ ప్రచారం నిర్వహించారు. కిష్టాపూర్‌లో సర్పంచ్ గోదావరి ఆధ్వర్యంలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు. కొల్చారం మండలం పైతరలో పత్తి చేల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.


చిలిపిచెడ్: గౌతాపూర్‌లో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


కొల్చారం: ఎనగండ్లలో ఇంటింటికీ ప్రచారం చేస్తున్న సర్పంచ్ వీరారెడ్డి, బీఆర్‌ఎస్ శ్రేణులు


చిలిపిచెడ్: శీలాంపల్లిలో డమ్మీ ఈవీఎం నమూనాతో అవగాహన కల్పిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరుతున్న కాంగ్రెస్ ఉపసర్పంచ్ సురేశ్‌గౌడ్

## బీఆర్‌ఎస్‌లో చేరిన కాంగ్రెస్ ఉప సర్పంచ్

నర్సాపూర్, నవంబర్28: హత్నూరా మండలం తుర్కలఖానాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ ఉపసర్పంచ్ సురేశ్‌గౌడ్ మంగళవారం నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఉపసర్పంచ్‌తోపాటు సుమారు 50 మంది యువకులు బీఆర్‌ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పార్టీ యువజన నాయకుడు సంతోష్‌రెడ్డి, నాయకులు శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


కొల్చారం: నర్సాపూర్‌లో గౌడ ఆత్మీయ సమ్మేళనానికి వెళ్తున్న ఎనగండ్ల గ్రామ గౌడ సంఘం నేతలు

## సునీతాలక్ష్మారెడ్డికే మా మద్దతు

కొల్చారం, నవంబర్ 28: నర్సాపూర్ బీఆర్‌ఎస్ అభ్యర్థి సునీతాలక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు ఎనగండ్ల గ్రామం నుంచి గౌడ సంఘం నేతలు. నర్సాపూర్‌లో మంగళవారం జరిగిన గౌడ ఆత్మీయ సమ్మేళనానికి కొల్చారం మండల ఎనగండ్ల గౌడ సంఘం నేతలు తరలివెళ్లి.. గౌడ సంఘం సభ్యులంతా సునీతారెడ్డికి మద్దతు తెలిపారు. తరలివెళ్లిన వారిలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఉపసర్పంచ్ నర్సింహ్మాగౌడ్, రంగంపేట సొసైటీ డైరెక్టర్ జనార్దన్‌గౌడ్, బాలాగౌడ్, పోచాగౌడ్, గోపాల్‌గౌడ్ ఉన్నారు.

## గోవుల దీవెనలు బీఆర్‌ఎస్‌పై ఉండాలి

శివ్వంపేట, నవంబర్ 28: గోవుల దీవెనలు బీఆర్‌ఎస్ పార్టీపై ఉండాలనే భావంతో మంగళవారం దొంతి వేణుగోపాలస్వామి గోశాలకు ఉసిరికపల్లి సర్పంచ్ బాబూరావు రెండు ట్రాక్టర్ల పశుగ్రాసాన్ని తన సొంత ఖర్చులతో గోశాల నిర్వాహకులు చిగుళ్లపల్లి శ్రీనివాస్‌గుప్తాకు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ బాబూరావు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ ప్రభుత్వం మూడోసారి గెలువాలని అందుకు ప్రజల ఆశీర్వాదంతో పాటు గోమాతలపై ఉన్న ప్రేమతో గోవుల దీవెనలు ఉండాలని ఉండాలని, సునీతాలక్ష్మారెడ్డి మంచి మెజార్టీతో గెలుస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీసీ సెల్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, యూత్ జనరల్ సెక్రటరీ మధుగౌడ్, మహేశ్ గౌడ్, కోల దుర్గయ్య తదితరులు ఉన్నారు.

## అసైన్డ్ భూములకు పట్టాలిస్తాం


మాట్లాడుతున్న గడ్డం నరేందర్‌రెడ్డి

చిలిపిచెడ్, నవంబర్ 28: కేసీఆర్ మరోసారి ముఖ్యమంత్రి అయిన వెంటనే రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీల అసైన్డ్ భూములకు పట్టాలిచ్చి, పూర్తి హక్కులు కల్పిస్తామని బీఆర్‌ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గడ్డం నరేందర్‌రెడ్డి, చండూర్ గ్రామ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు విజయ్‌కుమార్ అన్నారు. మంగళవారం చిలిపిచెడ్ మండలంలోని ప్రజలకు, నాయకులకు నర్సాపూర్ అభ్యర్థి వాకిటి సునీతాలక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన


కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి

నర్సాపూర్, నవంబర్ 28: మండలంలోని చిన్నచింతకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం అదనపు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి భీమయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఇప్పటి వరకు 94 మంది రైతుల నుంచి 3430 క్వింటాళ్ల ధాన్యాన్ని సేకరించడం జరిగిందని, ఈ సీజన్‌లో కొనుగోలు కేంద్రాల్లో లారీల ఇబ్బందులు లేకుండా సజావుగా జరగడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో డీపీఎంలు మోహన్, వెంకటేశ్వర్లు, ఏపీఎం గౌరీశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రలోభపెడితే చట్టపరమైన చర్యలు

నర్సాపూర్, నవంబర్ 28: ఎన్నికలు సజావుగా జరిగేలా చూడడమే తమ లక్ష్యమని డీఎస్పీ యాదగిరి రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం నర్సాపూర్ మండల కేంద్రంలో డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ షేక్‌లాల్ మధార్, ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో కేంద్ర పోలీస్ బలగాలు కవాతును నిర్వహించారు. నర్సాపూర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమై పట్టణంలోని ప్రధాన వీధుల గుండా ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా డీఎస్పీ యాదగిరిరెడ్డి మాట్లాడుతూ.. ఓటర్లను డబ్బు, మద్యంతో ప్రలోభపెట్టాలని చూస్తే చట్టపరమైన చర్యలు తప్పవని, మెదక్ జిల్లాలో ఎన్నికలు అయ్యేంత వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని వెల్లడించారు. కార్యక్రమంలో కేంద్ర పోలీస్ బలగాలు పాల్గొన్నారు.


నర్సాపూర్‌లో నిర్వహిస్తున్న కవాతులో పాల్గొన్న డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ, ఎస్సై

## ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

శివ్వంపేట, నవంబర్ 28: ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన శివ్వంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై రవికాంత్‌రావు కథనం ప్రకారం.. శివ్వంపేట మండలం నవాబ్‌పేట గ్రామానికి చెందిన బర్యాల బాషయ్య ఆర్థిక ఇబ్బందులతో గ్రామ శివారులోని హుస్సేన్ కుంట వద్ద క్షణికావేశంలో మంగళవారం తెల్లవారుజామున చెట్టుకు ఉరివేసుకొని మృతిచెందినట్టు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రవికాంత్‌రావు వెల్లడించారు.